


# రాజధాని వార్తలు

# RAJADHANI VARTALU




అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue) : 315 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

శనివారం, 1 - 8 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం : 2015


VIZAG
ALLURI SITARAMA RAJU INTERNATIONAL AIRPORT
GMR AERO

# ఉత్తరాంధ్ర కలలకు రెక్కలు

భారత ప్రధానమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ నరేంద్ర మోదీ గారిచే**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు**

ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రివర్యులు
**గౌ॥ శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ గారు**

ఆంధ్రప్రదేశ్ విద్యా & ఐటీ శాఖ మంత్రివర్యులు
**గౌ॥ శ్రీ నారా లోకేష్ గారు**

భారత పౌర విమానయాన శాఖ మంత్రివర్యులు
**గౌ॥ శ్రీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గార్ల సమక్షంలో...**

## అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం

వేదిక
భోగాపురం


తేదీ: ఆగస్టు 01, 2026
సమయం: ఉ. 10 గం॥లకు

₹5,641 కోట్లతో... అత్యాధునిక గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయం

మొట్టమొదటి సమగ్ర సివిల్ ఏవియేషన్ హబ్

60 లక్షల ప్రయాణికులు (భవిష్యత్తులో 4 కోట్లు)

25 వేల MT కార్గో సామర్థ్యం



గత రెండేళ్లలో ఉత్తరాంధ్రకు ₹6.13 లక్షల కోట్ల పెట్టుబడులు

189 పైగా పరిశ్రమలు, ప్రాజెక్టులు

5.57 లక్షల ఉపాధి అవకాశాలు

# రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు డిమాండ్స్ డే







**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్ర ప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ సంయుక్తంగా ఇచ్చిన పిలుపుమేరకు జూలై 31న రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రంలోని జిల్లా కేంద్రాలలో, రెవిన్యూ డివిజన్ కేంద్రాలలో, నియోజక వర్గాలలో, కొన్ని జిల్లాలలో మండల కేంద్రాల్లో జర్నలిస్టులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేఏ సంఘాల ప్రతినిధులు విశాఖపట్నంలో సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధికి వినతి పత్రాన్ని సమర్పించారు. కర్నూలు జిల్లాలో ఫెడరేషన్ ప్రతినిధి వర్గం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. విజయవాడలో రాష్ట్ర నాయకత్వం సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ భాషాకు వినతి పత్రాన్ని అందజేయగా, ఎన్టీఆర్ జిల్లా ప్రతినిధి వర్గం జిల్లా డిఆర్ఓకు వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో ఆర్డీవో కార్యాలయాల వద్ద నియోజకవర్గ కేంద్రాలలో ఫెడరేషన్ ఏపీ బీజేఏ ఆధ్వర్యంలో జర్నలిస్టులు పెద్ద ఎత్తున డిమాండ్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్లకు ప్రజాప్రతినిధులకు ఆర్డిఓకు మండల కార్యాలయాల్లో వినతి పత్రాలను సమర్పించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరారు.

విజయవాడలో జరిగిన జర్నలిస్టు ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించిన సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఇచ్చిన హామీల నేపథ్యంలో కొన్ని సమస్యలు పరిష్కారమైనప్పటికీ ప్రధానమైన సమస్యలు ఇంకా పెండింగ్లోనే ఉన్నాయి. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య, సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్, జర్నలిస్టులకు కార్మిక భీమా సదుపాయం, వర్కింగ్ జర్నలిస్ట్ సంక్షేమ నిధి ఏర్పాటు, జర్నలిస్టుల సంక్షేమ నిధి కమిటీ, జర్నలి స్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీతోపాటు జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటు, సి ఆర్ మీడియా అకాడమీ గవర్నింగ్ కౌన్సిల్ ఏర్పాటు, కొత్త జిల్లాలు ఏర్పడిన నేపథ్యంలో తదనుగుణంగా జిల్లాల్లో సమాచార శాఖను బలోపేతం చేసి జర్నలిస్టులకు అవసర మైన సదుపాయాల కల్పన, జర్నలిస్టుల స్థితిగతుల అధ్యయనం కోసం మీడియా కమిషన్ ఏర్పాటు, ప్రభుత్వ సారధ్యంలో నడుస్తు న్న ఆంధ్రప్రదేశ్ మాసపత్రిక పునరుద్ధరణ, వృద్ధాప్యంలోని జర్నలి స్టులకు వృద్ధాశ్రమ నిర్మాణం తదితర సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ వెంకట్రావు జి ఆంజనేయులు ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి శ్రీనివాసరావు కె మునిరాజు ఏపీ బీజేఏ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

# సభా స్థలాన్ని పరిశీలించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రోగ్రాం ఇన్చార్జ్ మంతెన సత్యనారాయణ రాజు







**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఆగస్టు ఒకటో తేదీన భోగాపురం శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించిన అనంతరం నిర్వహించే సభా స్థలాన్ని గురువారం రాత్రి మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ప్రోగ్రాం ఇన్చార్జి మంతెన సత్యనారాయణ రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా సభా ప్రాంగణంలోని వివిఐపి, విఐపి, భూములు ఇచ్చిన రైతులు, జిఎంఆర్ సంస్థ కుటుంబ సభ్యులు, ఛాంపియన్స్, మీడియా సభ్యులు గ్యాలరీలను పరిశీలించారు. సభా స్థలంలో వేసిన వేదికలు మధ్యన వర్షం పడినట్లయితే నీరు ఇంకెలా చర్యలు తీసుకోవాలని సభకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

# బుసగాడిపాళెంలో ఘనంగా కొమారి గోవిందమ్మ అంత్యక్రియలు

## - నివాళులు అర్పించిన పలువురు మత్స్యకార నేతలు







**విడవలూరు, (రాజధాని వార్తలు):** బుసగాడి పాళెం గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొమారి చిన వెంకయ్య సతీమణి కొమారి గోవిందమ్మ అంత్యక్రియలను కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆమె పార్థివదేహానికి పలువురు మత్స్యకార నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమె గ్రామ ప్రజలతో ఎంతో ఉన్నత ఆలోచనలతో నడుచుకొనేవారని, ఫిష్ కాన్ ఏపీ డైరెక్టర్, ప్రళయ కావేరి వేణు అన్నారు. ఆమెకు 84 ఏళ్ళు వయసు ఆమె ఆరోగ్యంగానే ఉంది. తీర ప్రాంతంలో ఉన్నత కుటుంబం వీరిది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఆప్కాఫ్ చైర్మెన్ వైసీపీ కోవూరు నియోజకవర్గం పరిశీలకులు కొండూరు అనిల్ బాబు. మత్స్యకార సంఘ నేతలు కొమారి రామచంద్రయ్య. కొమారి ఆది శేషయ్య. కొమారి పురుషోత్తం. (ముత్తుకూరు) ఆర్టీసీ ఉద్యోగి కొమారి వెంకట్రావు, మాజీ సర్పంచ్ బొమ్మన్ ఏకంబరం, స్థానిక మహిళలు. బంధువులు, స్నేహితులు అభిమానులు తదితరులు గోవిందమ్మ అంత్యక్రియలకు హాజరు అయి సంతాపం వ్యక్తం చేసారు. స్వగ్రామంలోనే కార్యక్రమం లను నిర్వహించడం జరిగింది.

# రాజధాని అమరావతికి భూసమీకరణ కింద 5 ఎకరాల భూమిని అందజేసిన పెనుమాక రైతులు

**అమరావతి, (రాజధాని వార్తలు):** ప్రజారాజధాని అమరావతి నిర్మాణానికి మేకా సాంబిరెడ్డి కుటుంబ సభ్యులు ల్యాండ్ పూలింగ్ పథకం కింద తమ భూములను స్వచ్ఛందంగా అందజేసేందుకు ముందుకొచ్చారు. పెనుమాక గ్రామ పరిధిలో తమ కుటుంబానికి చెందిన 5 ఎకరాల భూమిని రాజధాని నిర్మాణం కోసం APCRDA అధికారులకు అందజేసేందుకు తమ సమ్మతి తెలుపుతూ సంబంధిత అంగీకార పత్రాలను అడిషనల్ కమిషనర్ కొల్లాబత్తుల కార్తీక్ ఐఏఎస్‌కి రాయపూడిలోని APCRDA ప్రధాన కార్యాలయంలో శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఏ.జి.చిన్నికృష్ణ పాల్గొన్నారు. రాజధాని అమరావతి నిర్మాణంలో భాగస్వామ్యం అవుతున్నందుకు సంతోషంగా ఉందని మేకా సాంబిరెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా తెలియజేశారు. రాజధాని గ్రామాల ప్రజలు పూలింగ్ ప్రక్రియకు APCRDA అధికారులతో సహకరించాలని కోరారు.

# ది మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 26వ మహాజన సభ




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ది మహారాజా కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్ 26వ మహాజన సభ తే.31-07-2026 ది శుక్రవారం ఉదయం 10 గంటలకు క్షత్రియ కళ్యాణ మండపం, సీతమ్మధారలో జరిగినది. ఈ సభలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యం.రామకృష్ణంరాజు మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరము అనగా 31 మార్చి 2026 నాటికి బ్యాంకు రూ.374.22 కోట్లు డిపాజిట్లు, రూ.238.33 కోట్ల ఋణములు ఇచ్చి, రూ.612.55 కోట్లు వ్యాపారం కలిగి ఉన్నామని తెలియజేసినారు. ఈ ఆర్థిక సంవత్సరములో రూ.2.32 కోట్ల రూపాయలు స్థూల ఆదాయంను ఆర్జించగా రూ.0.60 కోట్ల రూపాయలు ఆదాయపు పన్ను చెల్లించి, రూ.1.72 కోట్లు నికర ఆదాయం ఆర్జించినాము. బ్యాంక్ మూలధనం రూ.17.66 కోట్లు, రిజర్వులు మరియు ప్రొవిజన్‌లు కలిపి రూ17.35 కోట్లతో, నికర విలువ రూ.32.28 కోట్లుగా కలదు. 2025-26 ఆర్థిక సంవత్సరమునకు వాటాదారులకు 10% డివిడెండును ప్రకటించినట్లు తెలియజేసినారు. మార్చి 31, 2027 నాటికి రూ.700 కోట్లు వ్యాపారం చేయటానికి లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలియచేసినారు. ప్రస్తుతం అనగా 28 జూలై 2026 వరకూ బ్యాంకు రూ. 384 కోట్లు డిపాజిట్లు, రూ.238 కోట్ల ఋణములు ఇచ్చి, రూ.622 కోట్లు వ్యాపారం కలిగి ఉన్నామని తెలియజేసినారు. ఈ మహాసభలో ప్రత్యేకముగా సభ్యులతో స్మాల్ ఫైనాన్స్ బ్యాంకుగా మార్పు చెందవలసిన ఆవశ్యకత గురించి చర్చించుట, సభ్యుల అనుమతి తీసుకోవడం జరిగినది. సామజిక మరియు సిబ్బంది పిల్లలకు స్కాలర్ షిప్ లు దాదాపు 8 లక్షల రూపాయలు అందచేయడం జరిగినది. 2025-26 ఆర్థిక సంవత్సరం లో మన బ్యాంకు కొత్తగా నర్సీపట్నం, విజయవాడ మరియు రామచంద్రపురంలో నూతన బ్రాంచీలను ప్రారంభించడం జరిగిందని తెలియచేసినారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 2 నూతన శాఖలను ప్రారంభించబోతున్నామని తెలియచేసినారు. ఈ మహాజన సభకు రేరా - మెంబెర్ మరియు ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ డైరెక్టర్ ఎం.వెంకట రత్నం, తెలంగాణా రాష్ట్రము, పోచంపల్లి లో గల పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సీత శ్రీనివాస్, శ్రీ పైడా కృష్ణ ప్రసాద్, చైర్మన్ - పైడా సంస్థలు, యన్. వి.రామరాజు, చైర్మన్ - జలవిహార్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్, యస్.వి.యస్.యస్.రామచంద్ర రాజు, రిటైర్డ్ పి.యఫ్.కమీషనర్, మాండవ రవి కుమార్, చైర్మన్ - బాలాజీ గ్రూప్ ఆత్మీయ అతిధులుగా హాజరైనారు. బ్యాంకు డైరెక్టర్లు, ఖాతాదారులు మరియు వాటాదారులు హాజరైనారని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు యం.రామకృష్ణంరాజు, జనరల్ మేనేజర్ యన్.యన్.సత్యనారాయణ వీరికి కృతజ్ఞతలు తెలియచేసినారు.

# అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారనున్నాయి

## - ఉత్తరాంధ్రకు భోగాపురం ఎయిర్‌పోర్టు గేమ్ ఛేంజర్ - రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి



**భోగాపురం, (రాజధాని వార్తలు):** భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభంతో ఉత్తరాంధ్ర భవిష్యత్తు, ముఖచిత్రం పూర్తిగా మారిపోనుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. అల్లూరి సీతారామరాజు భోగాపురం విమానాశ్రయం వద్ద శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉత్తరాంధ్ర సమగ్ర అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజల సంక్షేమం,ఆర్థికాభివృద్ధి, ఉపాధి,రవాణా,పర్యాటకం, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడే అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మూడు లక్షలకు పైగా ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ప్రజల రాకపోకలకు ఇప్పటికే సుమారు 5-6 వేల బస్సులను ఏర్పాటు చేశామని, ప్రజా ప్రతినిధులు కూడా తమ సొంత వాహనాలతో పాటు మినీ బస్సులను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడి చేతుల మీదుగా రూ. 17,900 కోట్ల ప్రాజెక్టులకు ప్రారంభం కానున్నాయన్నారు. ప్రధాన మంత్రి భోగాపురం పర్యటనకు వస్తున్న నేపథ్యంలో కార్యక్రమ ఏర్పాట్లను ముఖ్యమంత్రి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కార్యక్రమ ఏర్పాట్లపై ప్రతిరోజూ రెండుసార్లు సమీక్షిస్తూ, అధికారులు మరియు ప్రజాప్రతినిధులకు అవసరమైన సూచనలు చేస్తున్నారని చెప్పారు. విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవం, ఉత్తరాంధ్ర అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు సమాచార, పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో భారీ ప్రచార కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం నగరాల్లో సుమారు 200 హోర్డింగ్స్, 50 ఎల్ఈడీ స్క్రీన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రత్యేకంగా డ్రోన్ల ద్వారా కూడా ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇందుకోసం 5 డ్రోన్లను ఏర్పాటు చేశామని తెలిపారు. అదేవిధంగా డిజిటల్, సోషల్ మీడియా వేదికల ద్వారా భోగాపురం ఎయిర్‌పోర్టు ప్రాధాన్యత, ఉత్తరాంధ్రకు రానున్న అభివృద్ధి అవకాశాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని మంత్రి పార్థసారథి వివరించారు. విమానాశ్రయంతో ఎగుమతులకు కొత్త ఊపు లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టులో 25,000 మెట్రిక్ టన్నుల కార్గో సామర్థ్యం కలిగిన టెర్మినల్ అందుబాటులోకి రావడంతో ఉత్తరాంధ్ర నుంచి దేశ, విదేశాలకు ఎగుమతులు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా ఈ ప్రాంతంలో ఆర్థిక, సామాజిక, వాణిజ్య రంగాల్లో గణనీయమైన మార్పులు వస్తాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు, దేశాలకు వలస వెళ్లే ప్రాంతంగా ఉన్న ఉత్తరాంధ్ర, భవిష్యత్తులో ఇతర ప్రాంతాల వారికి కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదుగుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. విమానాశ్రయం ద్వారా ప్రపంచంలోని అనేక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ ఏర్పడి, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత విస్తరిస్తాయని తెలిపారు. పోలవరం నీటితో ఉత్తరాంధ్రకు మరింత ప్రయోజనం కలుగుతుందని ఆగస్టు 14 న పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ నుంచి ఉత్తరాంధ్రకు నీటిని తీసుకువచ్చే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు.సాగు నీరు,తాగు నీరు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాలకు ఈ కార్యక్రమం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలతో ఉత్తరాంధ్ర భవిష్యత్తు బంగారుమయంగా మారుతుందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ ప్రారంభోత్సవం ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చిరస్మరణీయ ఘట్టంగా నిలిచేలా ఘనంగా నిర్వహిస్తున్నామని మంత్రి తెలిపారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కెఎస్.విశ్వనాథన్ తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు టౌన్‌లో 'అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచారం

## - రెండేళ్లలో రూ.13.79 కోట్ల అభివృద్ధి పనులు, 99 శాతం హామీల అమలు చేసాము : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి





**కోవూరు, (రాజధాని వార్తలు):** సమస్యలు తెలుసుకుని అధికారులకు తక్షణ ఆదేశాలును ఇచ్చామని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి, చేసిన అభివృద్ధి పనుల లెక్కతోనే ప్రజల ముందుకు వచ్చామని కోవూరు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కోవూరు నగర పంచాయతీ పరిధిలోని 16వ వార్డులో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ప్రశాంతి రెడ్డి పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు ప్రజల నమ్మకాన్ని ఎలా నిలబెట్టుకున్నామో వివరించేందుకే 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలతో పాటు దాదాపు 99 శాతం వాగ్దానాలను రెండేళ్లలోనే అమలు చేశామని చెప్పారు. సామాజిక భద్రతా పెన్షన్లను రూ.4 వేలకు పెంచడంతో పాటు దివ్యాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేల పెన్షన్ అందిస్తున్నామని తెలిపారు. తల్లికి వందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, మత్స్యకారుల సేవలో, ఆటో సేవలో, దీపం–2, పూర్తి స్థాయి ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాల ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. పేదల కోసం అన్న క్యాంటీన్లను పునఃప్రారంభించడంతో పాటు, ఇచ్చిన మాట ప్రకారమే మెగా డీఎస్సీ నిర్వహించి 16 వేల మందికి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. గత ప్రభుత్వంలోని వివాదాస్పద ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేసి, రైతులు కోరుకున్న విధంగా రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని చెప్పారు.

**కోవూరు పంచాయతీలో అభివృద్ధి పనులు**

కోవూరు పంచాయతీలో ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ద్వారా మొత్తం రూ.13.79 కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయా శాఖల వారీగా చేపట్టిన ప్రధాన పనులను వివరించారు. ఇరిగేషన్ శాఖ కింద రూ.1.50 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో రూ.50 లక్షలతో పీటర్ కెనాల్ వంతెన, రూ.48 లక్షలతో కోవూరు చెరువు బండ్ బలోపేతం, రూ.28 లక్షలతో పంట కాలువల పూడికతీత, రూ.10 లక్షలతో రక్షణ గోడలు, రూ.14 లక్షలతో పాలిచెర్ల కాలువ కల్వర్ట్ నిర్మాణం ఉన్నాయని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ కింద మొత్తం రూ.4.50 కోట్ల విలువైన పనులు జరిగాయని తెలిపారు. ఇందులో రూ.72 లక్షలతో రెండు విలేజ్ హెల్త్ సెంటర్లు, రూ.91 లక్షలతో 14 సీసీ రోడ్లు, రూ.10 లక్షలతో కొత్తూరు రీడింగ్ రూమ్, రూ.89 లక్షలతో 2 కోర్టు భవనాలు నిర్మించినట్లు పేర్కొన్నారు. అలాగే రూ.63.73 లక్షల జడ్పీ జనరల్ ఫండ్స్‌తో 14 సీసీ రోడ్లు, రూ.95 లక్షల గ్రామ పంచాయతీ జనరల్ ఫండ్‌తో 19 సీసీ రోడ్లు, రూ.31 లక్షల మండల జనరల్ ఫండ్స్‌తో 9 సీసీ రోడ్లు ఉన్నాయని పేర్కొన్నారు. అలానే విద్యుత్తు శాఖ కింద రూ.4.35 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రూ.80 లక్షలతో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, రూ.35 లక్షలతో కొత్త విద్యుత్తు స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

ఆర్‌డిఎస్ఎస్ కింద గుమ్మల్లదిబ్బ గ్రామంలో రూ.2.20 కోట్లు, చుండుగుంట కాలనీలో రూ.25 లక్షలు, నందలగుంట కాలనీలో రూ.25 లక్షలు, ఎన్ఎస్ఆర్ కాలనీలో రూ.50 లక్షలతో 3–ఫేజ్ విద్యుత్ కోసం కొత్త స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ తరపున రూ.2.60 కోట్ల విలువైన పనులు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో రూ.1.48 కోట్లతో జల్ జీవన్ మిషన్ కింద తాగునీటి పైపులైన్లు, వాటర్ ట్యాంకు, రూ.24 లక్షలతో బాలికల హాస్టల్‌లో శానిటరీ కాంప్లెక్స్, రూ.3 లక్షలతో మండల సమాఖ్యలో శానిటరీ కాంప్లెక్స్, రూ.3 లక్షలతో అంగన్‌వాడీ సెంటర్లకు మరుగుదొడ్లు, నీటి సదుపాయం ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే రూ.69 లక్షలతో సీసీ డ్రెయిన్లు, రూ.13 లక్షలతో తాగునీటి బోర్లు నిర్మించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 68 పేద కుటుంబాలకు రూ.83.80 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. అలాగే సొంత ఇంటి స్థలం ఉన్న 410 కుటుంబాలకు ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. కోవూరు టౌన్ 16వ వార్డులో మాత్రమే 2 సీసీ రోడ్లు, బోర్లు, మోటార్లు, రీడింగ్ రూమ్ కోసం రూ.28 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు.

**స్థానిక సమస్యలపై వెంటనే స్పందన**

ఇంటింటి ప్రచారం సందర్భంగా పలువురు ఇళ్ల మంజూరు కోరగా, మరికొందరు తాగునీటి సమస్య, రంగు మారిన నీరు వస్తోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సమస్యను పరిశీలించి పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అలానే కూటమి నాయకులు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అవినీతి రహిత కోవూరు నియోజకవర్గ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా నేరుగా ఎమ్మెల్యేని సంప్రదించాలని, ప్రతి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకుంటామని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి హామీ ఇచ్చారు.కోవూరు టీడీపీ అధ్యక్షులు కొల్లారెడ్డి సుధాకర్ రెడ్డి, పెన్నా చైర్మెన్ గోపిరెడ్డి, టీడీపీ నేతలు కొల్లా సునీల్ రెడ్డి, గాదిరాజు, పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, వివిధ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

# జంక్ ఫుడ్ మానవ హక్కుల చట్టం, బాలికలు రక్షణపై అవగాహన - పలువురు అధికారులు సూచనలు







**కోవూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థులకు జంక్ ఫుడ్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ఆహార భద్రత, దిశా చట్టం, మానవ హక్కులు (హ్యూమన్ రైట్స్), మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, విద్యార్థుల హక్కులు, భద్రత మరియు సామాజిక బాధ్యత వంటి అంశాలపై సమగ్రంగాపలువురు అధికారులు అవగాహన కల్పించారు. కోవూరులోని బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలోఅవగాహన సదస్సు జరిగింది. విద్యార్థులకు, ప్రతి వ్యక్తికి మానవ హక్కుల చట్టం, మహిళలకు, బాలికలకు దిశ చట్టం గురించి వివరించారు. అదేవిదంగా, జంక్ ఫుడ్ వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలని వక్తలు సూచించారు. సమాజములో చట్టాలను గౌరవిస్తూ. బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇటువంటి అవగాహన కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో ఉపయోగం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

**అవగాహన సభ లు నిర్వహించిన సభ్యులు కు అభినందనలు**

ఏపీ కన్స్యూమర్ & హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ వెంకట్ మోహన్ మాట్లాడుతూ సేవే దృక్పథంతోనే మెలిగి, సంక్షేమమే లక్ష్యంగా నడుచుకోవాలని అన్నారు. ప్రతి సభ్యులు సంస్థ అభివృద్ధికి సహకరించారని అన్నారు. ఇదే స్ఫూర్తితోనే రాష్ట్రములోని ప్రతి ప్రాంతములో ఉన్న సభ్యులు ఐక్యతతోనే పరస్పర అవగాహనతో ఇలాంటి కార్యక్రమం లను విస్తృతంగా నిర్వహిచాలని అన్నారు. ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతి సభ్యులకు తాను అభినందనలు తెలుపుతున్నట్లు చెప్పారు. కార్యక్రమంలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ఫుడ్ సేఫ్టీ అధికారి నీరజ, మండల విద్యాశాఖ అధికారి–2, ఆంధ్రప్రదేశ్ కన్స్యూమర్ మరియు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మమూల, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సి.హెచ్. మల్లికార్జున, స్టేట్ జనరల్ సెక్రటరీ హనుమారెడ్డి, నెల్లూరు జిల్లా అధ్యక్షుడు కె.దిలీప్ కుమార్, జిల్లా స్టీరింగ్‌డమానిటరింగ్ అధ్యక్షుడు ఎస్.డి.అక్బర్, వైస్ ప్రెసిడెంట్ రమాదేవి, జిల్లా డివిజన్ అధ్యక్షులు ఎస్.కే.అహ్మద్ బాషా, కోవూరు డివిజన్ అధ్యక్షులు ఎస్.కే.సందని, కోవూరు డివిజన్ అధ్యక్షులు తాజావుద్దీన్, కోవూరు ఈసీ సభ్యుడు ఎస్.కే.అహ్మద్, మహిళా సెక్రటరీ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రతి వ్యక్తికి రాజ్యాంగం కల్పించిన మానవ హక్కుల గురించి, మహిళలు మరియు బాలికల రక్షణకు సంబంధించిన దిశా చట్టం గురించి, జంక్ ఫుడ్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు, ఆహార భద్రత, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు.

ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవరచుకోవాలని, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పలువురు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్యం, చట్టాలపై అవగాహన, మానవ హక్కుల పట్ల గౌరవం మరియు సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.

# పారిశ్రామికాభివృద్ధికి ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రతినిధులతో వేమిరెడ్డి దంపతుల భేటీ

## - కిసాన్ సెజ్‌లో పెట్టుబడులు, ఉద్యోగావకాశాలపై వేమిరెడ్డి దంపతులు చర్చ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులను ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కోఆపరేటివ్ లిమిటెడ్ కిసాన్ సెజ్ ప్రతినిధులు శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. నెల్లూరులోని వేమిరెడ్డి దంపతుల నివాసంలో జరిగిన ఈ భేటీలో ఇఫ్కో కిసాన్ సెజ్ ఛైర్మన్ దిలీప్ సంఘాని, మేనేజింగ్ డైరెక్టర్, కజే పటేల్ పాల్గొన్నారు. దిలీప్ సంఘాని, పటేల్‌కి వేమిరెడ్డి దంపతులు జ్ఞాపిక అందజేసి, శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా కిసాన్ సెజ్ పరిధిలో పారిశ్రామిక అభివృద్ధి, కొత్తగా పెట్టుబడులను ఆకర్షించడం, నెల్లూరు జిల్లా యువతకు పెద్దపీట వేస్తూ ఉపాధి అవకాశాలను మెరుగుపరచడంపై చర్చించారు. ఇఫ్కో కిసాన్ సెజ్‌లో త్వరలోనే భారీ పరిశ్రమలు ప్రారంభం కాబోతుండటంతో, ఈ పరిశ్రమల్లో స్థానిక యువతకే ఎక్కువ సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించేలా చర్యలు తీసుకుంటున్నామని వేమిరెడ్డి దంపతులు తెలిపారు. పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా స్థానిక యువతలో నైపుణ్యాలను పెంపొందించేందుకు వీపీఆర్ ఫౌండేషన్ తరపున త్వరలోనే ఒక 'స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్' ప్రారంభించబోతున్నట్లు వెల్లడించారు. ఈ సెంటర్ ద్వారా యువతకు అవసరమైన ప్రత్యేక సాంకేతిక, వృత్తి విద్యా శిక్షణను ఉచితంగా అందించి, పరిశ్రమలలో ఉద్యోగాలు పొందేలా తీర్చిదిద్దుతామని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టరు మొగిలి వెంకటేశ్వర్లు, ఇఫ్కో సీఈఓ సుధాకర్ పాల్గొన్నారు.

# సిరమ్మకు జగనన్న ఆశీర్వాదం

## - జగనన్న నోట ఆప్యాయంగా సిరమ్మ అని పిలుపు - శ్రీకాకుళం పర్యటనలో భాగంగా ఆనందపురం గోకార్డ్ వద్ద ఘన స్వాగతం పలికిన సిరమ్మ



**విజయనగరం, (రాజధాని వార్తలు):** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం విజయనగరం జిల్లా మీదుగా శ్రీకాకుళం పర్యటనకు వెళ్ళారు. ఈ హైవే ప్రయాణంలో భాగంగా ఆనందపురం గోకార్డ్ వద్ద ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్పర్సన్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సిరమ్మను ఎంతో ఆప్యాయంగా పలకరించి, అపూర్వమైన ఆశీర్వాదాలు అందించారు.

**నాయకత్వ లక్షణాలకు నిలువెత్తు రూపం సిరమ్మ**

రాజకీయ రంగంలో యువత పాత్ర ఎంత కీలకమో చెప్పడానికి నేటి సంఘటనే ఒక సరికొత్త నిదర్శనం. ఒక యువ నాయకురాలిగా, ప్రజా సంక్షేమమే ఊపిరిగా ముందుకు సాగుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని కలిసేందుకు సిరమ్మ చేసిన ఏర్పాట్లు, ప్రదర్శించిన చొరవ అందరినీ ఆలోచింపజేసేలా ఉన్నాయి. తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ, ప్రజాక్షేత్రంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలనే తపన సిరమ్మలో స్పష్టంగా కనిపిస్తోంది. చిన్న వయసులోనే బాధ్యతలను భుజాన వేసుకుని, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలిగా ఆమె చేస్తున్న పనులు నేటి యువతకు గొప్ప స్ఫూర్తినిస్తున్నాయి. ఆనందపురం గోకార్డ్ వద్ద జరిగిన ఈ భేటీ కేవలం ఒక సాధారణ స్వాగతం మాత్రమే కాదు; భవిష్యత్ రాజకీయ నాయకత్వానికి, అనుభవానికి మధ్య జరిగిన ఆప్యాయతల సమ్మేళనం. నాయకుడి నుంచి అందిన ఆశీస్సులు సిరమ్మ ప్రయాణానికి మరింత బలమైన పునాదిగా నిలుస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ప్రజల కోసం పరితపించే నాయకుల అడుగుల్లో నడుస్తున్న సిరమ్మ భవిష్యత్తులో మరిన్ని గొప్ప శిఖరాలను అధిరోహించాలని కోరుకుందాం.

# సంపాదకీయం

## అమరావతి పునర్నిర్మాణం - ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు నవ శకం

ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి, ఐదు కోట్ల ప్రజల ఆశా జ్యోతికి కేంద్ర బిందువు రాజధాని అమరావతి. గత అనిశ్చితిని అధిగమించి, అమరావతి నగరం మళ్లీ నవ చైతన్యంతో పునర్నిర్మాణ పనులు పుంజుకోవడం రాష్ట్ర భవిష్యత్తుకు అత్యంత శుభసూచకం. ఒకవైపు ఆధునిక సాంకేతిక మౌలిక సదుపాయాలు, మరొక వైపు చారిత్రక శోభ కలబోతగా అమరావతి రూపుదిద్దుకుంటోంది.

1. భూ సమీకరణ – ప్రపంచానికే ఆదర్శం

అమరావతి నిర్మాణంలో అత్యంత కీలకమైన ఘట్టం రైతుల త్యాగం, ల్యాండ్ పూలింగ్ (భూ సమీకరణ). రాజధాని నిర్మాణం కోసం వేలాది మంది రైతులు దాదాపు 33,000 ఎకరాల భూమిని స్వచ్ఛందంగా ప్రభుత్వానికి ఇచ్చారు. ప్రపంచ పట్టణ ప్రణాళికా చరిత్రలోనే ఇది ఒక అరుదైన ఉదాహరణ. రైతుల నమ్మకాన్ని నిలబెడుతూ, ఇచ్చిన హామీల ప్రకారం వారికి ప్లాట్ల కేటాయింపు, మౌలిక సదుపాయాల అభివృద్ధిని యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయడం ప్రభుత్వ ప్రధాన బాధ్యత.

2. మౌలిక సదుపాయాలు మరియు ఆర్థిక చక్రం

కేవలం ఒక పరిపాలనా నగరంగా కాకుండా, అమరావతిని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు ఇంజిన్‌గా తీర్చిదిద్దే దిశగా అడుగులు పడుతున్నాయి.

రవాణా వ్యవస్థ: సీడ్ యాక్సెస్ రోడ్లు, అవుటర్ రింగ్ రోడ్, విశ్వసనీయమైన కనెక్టివిటీ పనులు వేగంగా సాగుతున్నాయి.

ప్రభుత్వ కార్యాలయాలు: సచివాలయం, హైకోర్టు, అసెంబ్లీ శాశ్వత భవనాల నిర్మాణాలు నగరానికి స్పష్టమైన రూపాన్ని ఇస్తున్నాయి.

ఉపాధి – పెట్టుబడులు: ఐటీ, విద్య, వైద్యం మరియు సేవా రంగాలకు చెందిన ప్రముఖ సంస్థలు అమరావతిలో తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు ఆసక్తి చూపుతున్నాయి. దీనివల్ల యువతకు స్థానికంగానే విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

3. పర్యావరణ స్పృహ – స్మార్ట్ అండ్ గ్రీన్ సిటీ

అమరావతిని కేవలం కాంక్రీట్ జంగిల్‌గా మార్చకుండా, కృష్ణా నదీ తీర ప్రాంత సౌందర్యం, గ్రీన్ బెల్టులు, సుస్థిర పర్యావరణ సూత్రాలతో "స్మార్ట్ అండ్ గ్రీన్ సిటీ"గా తీర్చిదిద్దుతున్నారు. వరద నివారణ మేనేజ్‌మెంట్ వ్యవస్థలు, భూగర్భ కేబులింగ్, డ్రైనేజీ వ్యవస్థలను అంతర్జాతీయ ప్రమాణాలతో రూపకల్పన చేయడం అభినందనీయం.

రాజధాని పునర్నిర్మాణంలో సవాళ్లు & పరిష్కారాలు

నిధుల సమీకరణ

కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం పొందడంతో పాటు, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్ నమూనాలో పెట్టుబడులను ఆకర్షించాలి.

కాల పరిమితి

నిర్మాణ కాంట్రాక్టులు పూర్తి కావడానికి కచ్చితమైన గడువులు విధించి, క్రమబద్ధమైన పర్యవేక్షణ జరపాలి.

రైతుల సంక్షేమం

రాజధాని నిర్మాణంలో భాగస్వాములైన రైతులకు లేఅవుట్లలో కనీస సదుపాయాలు త్వరితగతిన పూర్తి చేయాలి. రాజధాని అమరావతి అనేది ఒక్క నగరానికో లేదా ఒక ప్రాంతానికో పరిమితమైన అంశం కాదు; అది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు, బ్రాండ్ ఇమేజ్, ఆర్థిక అభివృద్ధికి ప్రతీక. రాజకీయాలకతీతంగా అన్ని రంగాలు కలిసికట్టుగా శ్రమిస్తేనే, అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా నిలుస్తుంది. వేగవంతమైన పనులు, కచ్చితమైన గడువులు , సుస్థిరమైన ప్రణాళికలతో అమరావతి త్వరలోనే నవ్యాంధ్రకు మకుటాయమానంగా మారుతుందని, ఇంకా ఎంతో మారబోతోందని ఆశిద్దాం.

## కోవూరు ఏఎంసి చైర్మన్ స్థానాన్ని కల్పించిన అధినాయకత్వానికి కృతజ్ఞతలు

**విడవలూరు, (రాజధాని వార్తలు):** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా తనను నియమిస్తూ అవకాశం కల్పించినందుకు, తెలుగుదేశం పార్టీలో నేను అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధినాయకత్వానికి తాను హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాని కోవూరు ఏఎమ్‌సీ చైర్మెన్ బెజవాడ వికాస్ కృష్ణ రెడ్డి అన్నారు. తనపై నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌కి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డికి, స్థానిక కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు, కోవూరు గౌరవ చైర్మన్ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి పేరుపేరునా నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. తెలుగు దేశం పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న కార్యకర్తల సేవలను ఎల్లప్పుడూ పార్టీ గౌరవిస్తుందని ఈ నియామకం ద్వారా మరోసారి రుజువైంది. కోవూరు నియోజకవర్గంలోని రైతు సోదరులకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించేందుకు, మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తున్నాను. స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి మార్గదర్శకత్వంలో, ఇతర పాలక వర్గ సభ్యులు, అధికారులతో కలిసి కోవూరు నియోజకవర్గ రైతాంగ సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తానని తెలియజేస్తున్నానని చెప్పారు.

# జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

### - ఎస్ కె కరిముల్లా, డి.సునీల్ డిమాండ్ - అర్హులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి - జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి





**ఒంగోలు, (రాజధాని వార్తలు):** ఒంగోలు కలెక్టరేట్ వద్ద ఏపీడబ్ల్యూజేఫ్ నిరసన జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) నాయకులు డిమాండ్ చేశారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు నిరసనను చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు షేక్ చిన్న కరీముల్లా, దాసరి సునీల్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపు సమస్య అపరిష్కృతంగా ఉందని, ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున కేటాయిస్తామని గత ప్రభుత్వం జీవో జారీ దరఖాస్తులు స్వీకరించిందన్నారు. వారికి స్థలం కేటాయించడంతోపాటు ఇళ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. జర్నలిజం వృత్తి ప్రమాదంలో పడిందని ఉద్యోగ భద్రత పని పరిస్థితులు ఇతర సదుపాయాలు అధ్యయనంపై వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు వివిధ రాష్ట్రాలలో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని రాష్ట్రంలో పెన్షన్ పథకం అమలు పరిశీలించేందుకు ఒక కమిటీ నియమించాలని కోరారు. రాష్ట్ర కేంద్రంలోని జర్నలిస్టులకు అందరికీ రాయితీపై ఏసీ బస్సుల్లో ప్రయాణం చేసేందుకు అనుమతించేలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హోంశాఖ మంత్రి నేతృత్వంలో హైపర్ కమిటీ జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కొన్ని కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి 50 కోట్ల కేటాయించాలని డిమాండ్ చేశారు కార్మిక శాఖ పరిధిలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కల్పిస్తున్న బీమా పథకం జర్నలిస్టులకు వర్తింపజేసేందుకు వీలుగా కార్మిక శాఖ కమిషనర్ ప్రతిపాదనలు పంపారని ఈ విషయమై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర నాయకులు గొట్టిపాటి నాగేశ్వరరావు ఎస్వి బ్రహ్మం మాట్లాడుతూ పెండింగ్ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకపోతే దశల వారి ఉద్యమాన్ని ప్రకటిస్తామని హెచ్చరించారు.

అనంతరం కలెక్టరేట్ ఏవో రవికు మార్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు కార్యక్రమంలో మీడియా కెమెరా మెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి.నాగేశ్వరరావు, ఏపీ డబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. భక్తవత్సలం, టివి 9 స్టాఫ్ రిపోర్టర్ ఫిరోజ్ బేగ్, టీవీ 5 స్టాఫ్ రిపోర్టర్ జనార్ధన్, ఆర్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ షేక్ శ్రీనివాస్, సాక్షి టివి స్టాపర్ మీసాల శ్రీనివాస్, 10 టీవీ స్టాపర్ శంకర్, పి 9 టీవీ మేనేజింగ్ డైరెక్టర్ పోలి నేని కిరణ్, ఆంధ్రప్రభ బ్యూరో ఇంచార్జ్ పి.విజయ భాస్కర్ రెడ్డి, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఎంవి రమణారావు, జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఖుషిదా, ఉపాధ్యక్షులు యు రాజశేఖర్, కోశాధికారి వి.కోటయ్య, సహాయ కార్యదర్శి జి. రవికుమార్, సీనియర్ జర్నలిస్టులు ఏ సువర్ణ రాజు, సిహెచ్ నరసింహారావు, ఏ బ్రహ్మయ్య వీరబాబు, జి శ్యాంబాబు, ఎం వివేకానంద, కే వెంకటేశ్వర్ రెడ్డి, కే కోటేశ్వరరావు, సురేష్, టి.చరణ్, గుంటూరు శేషుబాబు, కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీపతి సతీష్, జిల్లావ్యాప్తంగా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఓడలరేవు తీర రక్షణ, అటవీ అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలి




**అమలాపురం, (రాజధాని వార్తలు):** ఓడల రేవు తీర రక్షణ, ఓఎన్‌జీసీ ప్రాజెక్టుల అటవీ అనుమతుల ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ రావిరాల మహేష్ కుమార్ తెలిపారు. గురువారం అమరావతి నుండి అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ అధ్యక్షతన కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అటవీశాఖ అధికారులు ఓఎన్‌జిసి ప్రతినిధులు, విశాఖపట్నం, రాజ మహేంద్రవరం అటవీ పరిరక్షణ అధికారులు, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్లుతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓడలరేవు తీర ప్రాంత రక్షణ చర్యలు, అటవీ అనుమతుల పురోగతిపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశం అనంతరం కలెక్టర్ ఓఎన్‌జీసీ చేపట్టనున్న పైప్‌లైన్ డ్రెన్స్ నిర్మాణ ప్రతిపాదన, ఓడలరేవు తీరప్రాంత రక్షణ చర్యలు, అటవీ అనుమతుల ప్రక్రియ పురోగతిపై సమగ్రంగా చర్చించారు. ఓఎన్‌జీసీ ప్రతిపాదనకు సంబంధించి ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసిన అథెంటికేటెడ్ కేఎంఎల్ షేప్ ఫైల్స్‌లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని ఆదేశించారు. అలాగే ప్రతిపాదనలో పొరపాటున నమోదైన 26 హెక్టార్ల విస్తీర్ణాన్ని సరిచేసి 26 ఎకరాలుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, ఓఎన్‌జీసీ అధికారులకు స్పష్టం చేశారు. అవసరమైన సవరణలు పూర్తి చేసి రెండు రోజుల్లో నివేదికను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని వినియోగ సంస్థను ఆదేశిస్తూ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి ప్రాజెక్టులకు సంబంధించిన అటవీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఓడలరేవు తీరప్రాంత రక్షణ కోసం చేపట్ట నున్న గ్రోయిన్‌ల నిర్మాణం, ఓఎన్‌జీసీ పైప్‌లైన్ డ్రెన్స్ నిర్మాణం వంటి ప్రాజెక్టులు ప్రజా ప్రయోజనాలకు, తీరప్రాంత భద్రతకు ఎంతో కీలకమని పేర్కొన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి అటవీ అనుమతుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, తద్వారా అభివృద్ధి పనులు నిర్ణీత గడువులో ప్రారంభమయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రాజెక్టు లకు సంబంధించిన అన్ని పత్రాలు, సాంకేతిక వివరాలు, మ్యాపులు తదితర సమాచారాన్ని పూర్తి స్థాయిలో సిద్ధం చేసి సమర్పించడం ద్వారా అటవీ అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని సమావేశంలో అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా ఫారెస్ట్ శాఖ అధికారి ఎం వి ప్రసాద్ రావు, ఓఎన్జిసి ప్రతినిధులు ఆర్ వెంకటయ్య, సిజిఎం ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్లు ఆకాష్, రోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎంపీ అనురాధ





**అల్లవరం, (రాజధాని వార్తలు):** ఇటీవల మరణించిన పలువురు కుటుంబాలను, వివిధ అనారోగ్యాలతో ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న పలువురిని అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ గురువారం పరామర్శించారు. అల్లవరం మండలం తుమ్మలపల్లికి చెందిన రొక్కాల విజేత బ్రెయిన్ స్ట్రోక్ తో అమలాపురం కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అలాగే కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లికి చెందిన కమిడి చైతన్యకుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గుండెకు శస్త్ర చికిత్స చేయించుకుని కిమ్స్‌లో చికిత్స పొందు తున్న వానపల్లిపాలెం గ్రామానికి చెందిన నల్లా వెంకటలక్ష్మిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అమలాపురం రూరల్ మండలం సవరప్పాలెం గ్రామానికి చెందిన బొక్కా చంద్రరావు ఇటీవల మరణించగా వారి చిత్రపటం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కామనగరువు అబ్బిరెడ్డి కాలనీకి చెందిన చిక్కం సూరిబాబు ఇటీవల మరణించగా వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

చల్లపల్లిలో ఇటీవల డాబా స్లాబ్ కూలి మృతి చెందిన కొల్లు సత్యవతి చిత్రపటం వల్ల నివాళులు ఆర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె వెంట నక్కా చంద్రశేఖర్, సత్యం కాపు, అంబికా శ్రీను, చెల్లి నాగేంద్ర, దేవరపల్లి వెంకటేశ్వరరావు, రాంబాబు, నల్లా గణేష్, కేత శ్రీను, సూరిబాబు, శ్రీనివాసరావు, పరమట పండు,కాట్రు ఆనందరావు, మధు, కొల్లు రెడ్డి, మహేంద్ర, బుడితి సాయిబాబు, సలాది సూరిబాబు, నల్లా అజయ్ తదితరులు ఉన్నారు.

## 'మావిగన్' రాజధాని ఆలోచననే చంద్రబాబు అమలు చేస్తున్నారు : జమ్మలమడక నాగమణి



**కాకినాడ రూరల్, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ రాజధాని అంశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపాదించిన "మావిగన్" రాజ ధాని భావనను అమలు చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి వ్యాఖ్యానించారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఒకప్పుడు అమరావతినే ఏకైక రాజధానిగా పేర్కొన్న చంద్రబాబు, ఇప్పుడు విజయవాడ-గుంటూరు నగరాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తూ రాజధానిగా తీర్చిదిద్దాలని అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పష్టం చేయడం జగన్ ప్రతిపాదనల ప్రాముఖ్యతను గుర్తించినట్లేనని అన్నారు. మచిలీ పట్నంలోని బందరు పోర్టు ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో ఆ నగరాన్ని కూడా రాజధాని అభివృద్ధి పరిధిలోకి తీసుకు రావచ్చని ఆమె అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇప్పటికే కూటమి ప్రభుత్వం అనుసరిస్తోందని, ఇదే విధంగా "మావిగన్" రాజ ధాని ప్రతిపాదనను కూడా పూర్తిస్థాయిలో అమలు చేసే పరిస్థితి వస్తుందని నాగమణి పేర్కొన్నారు. రాజధాని అంటే కేవలం 29 గ్రామాలకే పరిమి తమనే ఆలోచన నుంచి బయటపడటం స్వాగతిం చదగ్గ పరిణామమని ఆమె అన్నారు. తప్పులను గుర్తించి, పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు మార్చుకోవడం మంచి పరిణామమని, చంద్రబాబు విషయంలో ప్రస్తుతం అదే జరుగుతోందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, మెగా డీఎస్సీ వ్యవహారంపై మంత్రి నారా లోకేష్ స్పందించాలని నాగమణి డిమాండ్ చేశారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడినందుకు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలని కోరారు. ఈ అంశంపై ఇప్పటికే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు పిలుపునిచ్చిందని, రానున్న పది రోజుల్లో సీబీఐ విచారణ కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

## సమాజ సేవను అలవర్చుకోవాలి : డిసిసిబి చైర్మన్



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** దాతృ త్వ భావనతో సమాజ సేవను ప్రతివారు అలవర్చుకోవాలని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) పిలుపునిచ్చారు. గురువారం పెద్దాపురం జనసేన పార్టీ కార్యాలయంలో పెద్దాపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పోలమరశెట్టి సత్తిబాబు అధ్యక్షతన, జనసేన నాయకులు వెలివెల స్వప్న, కాపుగంటి కిషోర్ మరియు పలువురు దాతల సహకారంతో నిర్వహించిన పులిహార పంపిణీ కార్యక్రమాన్ని తుమ్మల రామస్వామి బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయడం అత్యున్నతమైన సేవ అని అన్నారు. దాతృత్వం అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవడం, ఆహారం అందించడం, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం కూడా గొప్ప మానవతా విలువలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైన మేరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొని సమాజాభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖర్ల సమ్మెకు సిపిఎం మద్దతు




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్ద దస్తావేజు లేఖర్లు చేస్తున్న సమ్మెకు మద్దతుగా సిపిఎం పట్టణ శాఖ కార్యదర్శి కరణం గోవిందరాజు, పట్టణ అభివృద్ధి వేదిక నాయకులు కరణం ఏడుకొండలు, తుంపాల శ్రీనివాస్‌లు పాల్గొని మద్దతునిచ్చారు. దస్తావేజు లేఖరులు సమస్యల పరిష్కరించాలని, ప్రైవేటీకరణ ఆపాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేఖర్లు పెండౌన్ నిరసన చేపట్టి వారాలు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోక పోవడాన్ని వారు తప్పుపట్టారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరవదిక సమ్మెలో లేఖర్ల సంఘం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# మేకప్ లేకున్నా మెరిసిపోవడానికి కారణం అదే!



టాలీవుడ్ నుంచి బాలీవుడ్ వరకు సహజమైన నటనతో ఎలాంటి మేకప్ లేకుండానే తెరపై మెరిసిపోతున్న నటి సాయిపల్లవి. అమ్మడి అందం గురించి, చర్మ సంరక్షణ పద్ధతుల గురించి తెలుసుకోవాలని అభిమానులంతా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. తాజాగా సాయి పల్లవి నటిస్తోన్న ప్రతిష్టాత్మక చిత్రం రామాయణం షూటింగ్ నేపథ్యంలో ఆమె అందానికి సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మేకప్ లేకుండానే సహజమైన కాంతిని సంతరించుకోవడానికి పల్లవి అనుసరించే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సాయి పల్లవి తన చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఎలాంటి కృత్రిమ రసాయనాలను ఉపయోగించకుండా పూర్తిగా సహజమైన ఉత్పత్తులకే ప్రాధాన్యత ఇస్తారు. మార్కెట్లో లభించే ఖరీదైన కాస్మోటిక్స్ కంటే ఇంటిలో లభించే పదార్థాలతోనే చర్మాన్ని సంరక్షించు కోవడం ఆమె ప్రత్యేకత. చర్మానికి గాలి తగిలేలా చూసుకోవడం, కెమి కల్స్ లేని ఆయుర్వేద .. నేచురల్ క్రీమ్‌లను మాత్రమే వాడటం దిన చర్యలో భాగం. ఈ సింపుల్ పద్ధతుల వల్లే సాయి పల్లవి చర్మం ఎల్లప్పుడూ యవ్వనంగా.. కాంతివంతంగా కనిపిస్తుందని బ్యూటీ నిపుణులు చెబుతున్నారు. కేవలం పైపూతలే కాకుండా.. లోపలి నుంచి ఆరోగ్యం మెరుగుపడటమే అసలైన సౌందర్య రహస్యమని సాయిపల్లవి గట్టిగా నమ్ముతారు. డైట్ విషయంలో ఎంతో క్రమశిక్షణను పాటిస్తారు. రోజూ తీసుకునే ఆహారంలో విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే తాజా పండ్లు, పచ్చి కూరగాయలకు ప్రాధాన్యత ఇస్తారు. ఇది చర్మానికి అవసరమైన పోషణను అందించి ఎలాంటి మచ్చలు లేకుండా సహజమైన మెరుపును అందిస్తుంది. సమతుల్యమైన ఆహారపు అలవాట్లే సాయి పల్లవి అందం వెనుక ఉన్న అసలైన బలం. అలాగే శరీరంలో హైడ్రేషన్ స్థాయిలను కాపాడుకోవడం కోసం రోజూ తగినంత మోతాదులో నీరు తాగుతుంటారు. నీరు తాగడం వల్ల శరీరంలోని వ్యర్థాలు బయటికి వెళ్లిపోవడమే కాకుండా చర్మం పొడిబారకుండా తాజాగా మారుతుంది. దీంతో పాటు నిద్ర వేళల్లో క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత కోసం యోగా, ధ్యానం చేయడం వంటి చిన్న చిన్న అలవాట్లను ఎప్పుడూ పాటిస్తుంటారు. ఒత్తిడిని దూరంగా ఉంచడం వల్ల ముఖంపై ముడతలు రాకుండా నేచురల్ గ్లో అలాగే ఉంటుందది. హెవీ మేకప్ లేకుండా సినిమాలలో నటించడం, బయట కూడా సింపుల్‌గా కనిపించడం సాయిపల్లవి వ్యక్తిత్వానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చింది. సాధారణంగా సెలబ్రిటీలు అంటే గ్లామర్ ప్రపంచానికి పరిమితం అవుతుంటారు. కానీ సాయి పల్లవి మాత్రం సహజసిద్ధమైన రూపంతోనే కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. ప్రస్తుతం సాయి పల్లవి అనుసరిస్తున్న హెల్దీ లైఫ్‌స్టైల్ యువతకు మంచి ఉదాహరణగా నిలుస్తోంది.

# స్టైలిష్ అవతారం.. టాక్సిక్‌లో కియారా అద్వానీ లుక్ వైరల్!





రాకింగ్ స్టార్ యశ్ కథానాయకుడిగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ చిత్రం 'టాక్సిక్: ఎ ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్ అప్స్'. ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తున్న బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆమెకు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఓ సరికొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. అంతర్జాతీయ స్థాయి రాయల్ లుక్‌లో కనిపిస్తున్న కియారా పోస్టర్ వివరాలు మీకోసం. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా అత్యంత భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్న పీరియడ్ యాక్షన్ ఎపిక్ మూవీ 'టాక్సిక్'. రాకింగ్ స్టార్ యశ్ హీరోగా వస్తున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అపారమైన క్రేజ్ ఉంది. ఇక ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో పాటు 'తబాహి', 'మధోషి' పాటలు చార్ట్‌బస్టర్లుగా నిలిచి సినిమాపై అంచనాలను ఆకాశానికి చేర్చాయి. నేడు కియారా అద్వానీ పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా ఆమెకు విషెస్ తెలియజేసింది. "హ్యాపీ బర్త్‌డే అవర్ నాడియా.. వెండితెరపై నీ మ్యాజిక్ చూడటానికి వేచి చూస్తున్నాం" అంటూ క్యాప్షన్ జోడించి, సినిమాలో ఆమె పోషిస్తున్న 'నాడియా' పాత్రకు సంబంధించిన కలర్‌ఫుల్ పోస్టర్‌ను మేకర్స్ వదిలారు. రాయల్ లుక్‌లో కియారా మెరుపులు: కొత్తగా విడుదలైన ఈ పోస్టర్‌లో కియారా అద్వానీ లుక్ నెవర్ బిఫోర్ అనేలా ఉంది. గ్లామరస్ గానూ, అదే సమయంలో అంతర్జాతీయ స్థాయి రాయల్ అప్పియరెన్స్‌తో ఆమె కనిపించిన తీరు అభిమానులను కట్టిపడేస్తోంది. ఈ లుక్ చూసిన నెటిజన్లు, సినీ ప్రియులు లైక్‌లు, కామెంట్లతో సోషల్ మీడియాలో పోస్టర్‌ను తెగ వైరల్ చేస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ డ్రామాలో కియారా అద్వానీతో పాటు నయనతార, తారా సుతారియా, హుమా ఖురేషి, రుక్మిణి వసంత్ వంటి స్టార్ నటీ నటులు కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. యష్ మార్క్ బోల్డ్ అండ్ డేరింగ్ యాక్షన్ ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణగా నిలవబోతోంది.

ఆగస్టు 26న గ్రాండ్ రిలీజ్: ప్రమోషనల్ కంటెంట్‌తో రోజురోజుకూ హైప్‌ను పెంచుకుంటూ పోతున్న 'టాక్సిక్' చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులను తిరగరాయడానికి సిద్ధమవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 26న ఈ భారీ చిత్రాన్ని థియేటర్లలో విడుదల చేసేందుకు మేకర్స్ వేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

# కియారాకు జెరాక్స్ కాపీలా!





సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో బాలీవుడ్‌లో ప్రతిష్టాత్మకంగా రాజ్ కుమార్ సంతోషీ తెరకెక్కిస్తోన్న చిత్రం బట్వారా 1947. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోన్న చిత్రమిది. ఇప్పటికే సినిమాపై అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. అయితే సినిమా విడుదల కాకముందే చిత్ర యూనిట్ విడుదల చేసిన ఓ అధికారిక పాత్ర పోస్టర్ సోషల్ మీడియాలో విపరీతమైన చర్చకు దారి తీసింది. ఈ చిత్రంలో కీలక పాత్ర పోషిస్తున్న నటి కనికా కపూర్ క్యారెక్టర్ పోస్టర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో కనికా కపూర్ ఫ్లోరల్ సూట్ ధరించి లైట్ బ్రౌన్ దుపట్టాతో మేకప్ లేకుండా సాదాసీదా లుక్‌లో కనిపిస్తున్నారు.అయితే ఈ పోస్టర్ చూసిన నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆ ఫోటోలో కనిపిస్తున్నది కనికా కపూర్ లేక కియారా అద్వానీనా? అంటూ సోషల్ మీడియాలో చర్చకు తెర తీసారు. చాలామంది వినియోగదారులు పోస్టర్‌ను చూసి కియారా అద్వానీయే నటించిందేమోనని భ్రమపడుతున్నారు. ఈ పోస్టర్ క్రెడిట్స్‌లో కియారా పేరు ఎందుకు వేయలేదంటూ కొందరు కామెంట్లు చేయగా, మరికొందరు ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో డిజైన్ చేసిన పోస్టర్ అయి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. ఇండస్ట్రీలో ఇలాంటి పనుల వల్ల నటీమణుల అసలు పోలికలు మారిపోతున్నాయని కొందరు నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పోస్టర్ వైరల్ అయిన అనంతరం కనికా కపూర్ తనపై వస్తున్న పోలికల కామెంట్లపై సరదాగా స్పందించారు. నెటిజన్లు చేసిన కామెంట్‌కు ఆమె నవ్వుతున్న ఎమోజీతో రిప్లై ఇవ్వడం విశేషం. అయితే కనికా కపూర్ ఇతర ఫోటోలను పరిశీలిస్తే అసలు కియారా అద్వానీలా కనిపించరని.. కేవలం ఈ పోస్టర్‌లోని లైటింగ్ .. మేకప్ కారణంగానే అచ్చుగుద్దినట్లు ఉండే పోలికలు వచ్చాయని అభిమానులు చర్చించుకుంటున్నారు. ఢిల్లీకి చెందిన కనికా కపూర్ బట్వారా 1947 చిత్రంతో బాలీవుడ్‌లోకి అడుగు పెడుతున్నారు. సినిమాల్లోకి రాకముందు ఏక్ దుజే కే వాస్తే 2 వంటి టీవీ సీరియళ్లతో పాటు పలు వెబ్ సిరీస్‌లు, మోడలింగ్ రంగంలోనూ రాణించారు. బ్యూటీ పేజెంట్స్ గెలుచుకున్న కనిక చిన్ననాటి నుంచి నటనపై ఉన్న మక్కువతో సినిమా రంగంలోకి ప్రవేశించారు. తాజాగా విడుదలైన వివాదాస్పద పోస్టర్ పుణ్యమా? అని కనిప కపూర్ బాలీవుడ్ సర్కిల్స్‌లో మార్మోగిపోతోంది. భారీ తారాగణంతో తెరకెక్కుతున్న చిత్రం దేశ విభజన నేపథ్యంలో సాగుతుంది. సన్నీ డియోల్, ప్రీతి జింటా, షబానా ఆజ్మీలతో పాటు కరణ్ డియోల్, కనికా కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సినిమాకు ఏ.ఆర్. రెహమాన్ సంగీతం అంది స్తున్నారు. ఈ చిత్రం ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

# బాలయ్య కూతురి అరంగేట్రం నిజమేనా?



హీరోల కుటుంబాల నుంచి హీరోలు వస్తారు తప్ప.. హీరోయిన్లు రావడం అరుదు. అలా వచ్చిన సందర్భాల్లో కూడా అభిమానుల నుంచి అంత సానుకూల స్పందన ఉండదు. గతంలో సూపర్ స్టార్ కృష్ణ కుటుంబం నుంచి మంజుల హీరోయిన్ అవ్వాలనుకుంటే ఫ్యాన్స్ ఎంతగా వ్యతిరేకించారో తెలిసిందే. ఐతే ఆమె కొంచెం లేటుగా నటనలో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆపై మంచు లక్ష్మీప్రసన్న, నిహారిక కొణిదెల, శివాని, శివాత్మిక లాంటి వాళ్లు స్టార్ కుటుంబాల నుంచి హీరోయిన్లు అయ్యారు. కానీ వారిలో ఎవ్వరూ అనుకున్నంతగా సక్సెస్ కాలేదు. ఐతే ఇప్పుడు టాలీవుడ్లో అతి పెద్ద కుటుంబాల్లో ఒకటైన నందమూరి ఫ్యామిలీ నుంచి ఓ అమ్మాయి నటనలోకి అడుగు పెట్టబోతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఆమె ఎవరో కాదు.. నందమూరి బాలకృష్ణ చిన్న కూతురు తేజస్విని. బాలయ్య పెద్ద కూతురు బ్రాహ్మణి వ్యాపార రంగంలో బిజీ కాగా.. చిన్న కూతురు కూడా బిజినెస్ ఉమన్‌గానే కొనసాగుతోంది. పెళ్లయి ఒక బిడ్డకు తల్లి కూడా అయ్యాక తేజస్విని ఇప్పుడు నటన వైపు అడుగులేయబోతోందనే వార్త చర్చనీయాంశంగా మారింది. ఐతే ఆమెకు నటనలోకి వచ్చే ఉద్దేశం ఉందని ఈ మధ్య స్పష్టంగా తెలుస్తోంది. ఒక యాడ్‌లో నటించడమే కాక.. రెండు డ్యాన్స్ వీడియోలతో అందరి దృష్టినీ ఆకర్షించింది. మరోవైపు తన తండ్రి నటిస్తున్న కొత్త సినిమాకు ఆమె నిర్మాణ భాగస్వామిగానూ ఉంది.

ఈ క్రమంలోనే తేజస్విని నటనలోకి అడుగు పెట్టబోతున్నట్లు తెలుస్తోంది. ఐతే ఆమె రెగ్యులర్ హీరోయిన్ రోల్ ఏమీ చేయదని.. ఒక స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ మూవీలో ఆమె లీడ్ రోల్ చేసే అవకాశం ఉందని అంటున్నారు. సినిమా ఫైనల్ అయినట్లు కాంక్రీట్ న్యూస్ లేదు కానీ.. కథా చర్చలు జరుగుతున్న సంగతైతే నిజమే అంటున్నారు. బాలయ్య కూతురు నటనలోకి అడుగు పెడుతుందంటే అభిమానుల స్పందన ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి ఈ న్యూస్ లీక్ చేశారేమో అన్న సందేహాలు కూడా కలుగుతున్నాయి. ఇప్పుడు అభిమానుల ఆలోచన కూడా మారుతుండడం.. తేజస్విని ఒకవేళ నటించినా పెర్ఫామెన్స్ ఓరియెంటెడ్ రోలే చేసే అవకాశం ఉండడంతో ఫ్యాన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్సే వచ్చే అవకాశముంది.

# గుణాతీతుడు రూపాతీతుడు గురువు - బాలక్ రామ్ మందిర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు

**విజయనగరం, (రాజధాని వార్తలు):** బాలక్ రామ్ మందిర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు కుసుమంచి సుబ్బారావు ఆధ్వర్యంలో గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. జ్ఞాన భాస్కరం అనే పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్ఞాన జ్యోతి, ఉపన్యాస కేసరి, ప్రవచన ప్రభాకర, నిశ్చలానంద, ప్రవచన వాచస్పతి బిరుదాంకితులు స్వామి రామకృష్ణానంద, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ సాయి సత్సంగం వ్యవస్థాపకులు ఉపద్రష్ట వెంకట వరప్రసాద్,ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సుపథ రూపకర్త యు.వి.ఏ.యన్.రాజు అనుగ్రహ భాషణం గావించారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనం చేసి ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ముత్యాల నాయుడు ప్రారంభించారు. కార్యక్రమ రూపకర్త తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ సమన్వయం చేశారు విశ్రాంత మండల విద్యాశాఖాధికారి, ఈపు విజయ్ కుమార్, రోటరీ క్లబ్, పూర్వ అధ్యక్షులు డిఎస్‌పి లింగం, ప్రముఖ న్యాయవాది బి.రమణారావులు నేతృత్వంలో ఏర్పడిన కమిటీ సహకారం అందించింది. వాగ్దేవి వరపుత్రులు స్వామి రామకృష్ణానంద తనదైన శైలిలో ప్రసంగిస్తూ అమృత ధార కురిపించారు. దైనందిన జీవన ప్రయాణంలో భవబంధాల నుండి విముక్తి కలిగించి, ఆత్మజ్ఞానాన్ని ప్రసాదించే సురక్షితమైన నావ 'సద్గురువు'. వాల్మీకి, వ్యాస, శంకర, రామకృష్ణ, రమణమహర్షి వంటి మహనీయుల దివ్య పాత్రను, మన సనాతన ధర్మ వైశిష్ట్యాన్ని స్వామి రామకృష్ణానంద అత్యంత రమణీయంగా వివరించారు. ఒక మానవుడు ఎలా జీవించాలో శ్రీరాముని ఆదర్శ వృత్తాంతం ద్వారా 'రామాయణ' రూపంలో ధర్మ సంస్థాపనా మార్గాన్ని ఆదికవి వాల్మీకి లోకానికి అందించారు. ఇది కేవలం కథ కాదు, పరిపూర్ణ జీవన వేదం. వేదాలను విభజించి, అష్టాదశ పురాణాలను, మహాభారతాన్ని రచించారు. అజ్ఞానంలో కూరుకుపోయిన



అర్జునుడికి 'భగవద్గీత'ను ఉపదేశించి మానవాళికి బ్రహ్మవిద్యను వేదవ్యాసుడు ప్రసాదించారు. బ్రహ్మ సత్యం జగన్మిథ్య" అనే అద్వైత సిద్ధాంతాన్ని ఆదిశంకరాచార్యులు బోధించారు. ఉపనిషత్తులకు భాష్యాలు రచించి, అజ్ఞాన చీకట్లను పారద్రోలి జ్ఞానదీపాన్ని వెలిగించారు.అన్ని మతాల సారాంశం ఒక్కటేనని శ్రీ రామకృష్ణ పరమహంస 'సర్వమత సామరస్యం' ఆచరించి చూపారు. నిష్కల్మషమైన భక్తి, వ్యాకులతతో భగవంతుని ప్రార్థిస్తే మోక్షం తథ్యమని నిరూపించిన అవతార మూర్తి. బాహ్య ఆడంబరాల కన్నా "నేను ఎవరు? అనే ఆత్మవిచారణ అత్యున్నతమైనదని శ్రీ రమణ మహర్షి ఉద్ఘాటించారు. వాక్కు కన్నా మౌనమే అత్యంత శక్తివంతమైనదని బోధించారు. మన ధర్మం ఒక గ్రంథానికో, ఆచారానికో పరిమితం కాదు. ఇది దయ, సత్యం, అహింస, త్యాగాల పునాదిపై నిలబడిన నిరంతర ప్రవాహం. ఈ మహర్షులు చూపిన మార్గాలు వేరైనా గమ్యం ఒక్కటే.. అదే ఆత్మసాక్షాత్కారం. వారి సందేశాలను ఆచరణలో పెట్టి, అంతర్ముఖులై పరమాత్మ వైపు పయనించడమే ఈ మానవ జన్మకు నిజమైన సార్థకత అని స్వామి రామకృష్ణానంద వివరించారు. భారతదేశ సనాతన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడుతూ, భావితరాలకు సన్మార్గాన్ని చూపుతున్న మహానుభావులలో యు.వి ఏ.యన్. రాజు ప్రముఖులు.జగద్గురు పీఠం విజయనగరం ప్రాంతీయ గణపతిగా సమాజానికి చేస్తున్న సేవలు అనన్యసామాన్యం. 'పిల్లలలో విద్యార్థి దశ నుండి మాతృభాష, సంస్కృతీ, సంప్రదాయ, మానవతా విలువల పరిరక్షణ కొరకు 'సుపథ' భారతీయ సంస్కార విద్యా ప్రణాళికను రూపొందించి సుమారు 50,000 మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. యు.వి.ఏ.ఎన్. రాజు గురుతత్త్వం – గురు పూర్ణిమ' అనే అంశంపై చేసిన ప్రవచనం మానవాళికి ఒక దివ్యమైన సందేశం. ఆయన తనదైన శైలిలో, అత్యంత మృదువైన మరియు గంభీరమైన పదజాలంతో గురువు యొక్క విశిష్టతను, పౌర్ణమి నాటి పవిత్రతను హృదయాలకు హత్తుకునేలా వివరించారు. "గురువు" అంటే కేవలం ఒక భౌతిక దేహమో లేదా పాఠాలు చెప్పే వ్యక్తి మాత్రమే కాదు. మనసులో పేరుకుపోయిన రాగద్వేషాలను, అహంకారాన్ని, చీకటిని తొలగించి జ్ఞానమనే దివ్యకాంతులను ప్రసరింపజేసే సమున్నతమైన శక్తే 'గురుతత్త్వం'. గురువు అనేవాడు ఒక వ్యక్తి కాదు, అదొక నిరంతర చైతన్య స్రవంతి. ఎక్కడ అజ్ఞానం నశించి వివేకం ఉదయిస్తుందో, అక్కడ గురుతత్త్వం వ్యక్తమవుతోందని గుణాతీతుడు రూపాతీతుడు గురువు అని ఉద్ఘాటించారు. పౌర్ణమి నాడు చంద్రుడు ఏ విధంగానైతే తన పదహారు కళలతో నిండుగా, ఎటువంటి మచ్చా లేకుండా స్వచ్ఛంగా ప్రకాశిస్తూ లోకానికి వెన్నెలను పంచుతాడో, అదే విధంగా సద్గురువు తన పరిపూర్ణమైన జ్ఞానంతో శిష్యుని మనస్సులోని అజ్ఞానపు పొరలను తొలగించి, ఆత్మజ్ఞానపు వెలుగులు విరజిమ్ముతాడు. అందుకే గురువును స్మరించుకోవడానికి పౌర్ణమి కంటే మించిన పర్వదినం లేదని రాజుగారు సుందరంగా వర్ణించారు. గురు శిష్యుల బంధం లౌకికమైనది కాదు, అది పూర్తిగా ఆత్మీయమైనది మరియు జన్మజన్మాంతరాల సుకృతం అని యువి ఏ ఎన్ రాజు వివరించారు .సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ప్రతి నెలా విజయనగరంలోని గీతా మందిరంలో, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు శ్రీ సాయి సత్సంగం వ్యవస్థాపకులు ఉపద్రష్ట వెంకట వరప్రసాద్ వాక్చాతుర్యం, విషయ పరిజ్ఞానంతో శ్రోతలను మంత్రముగ్ధులను గావించారు. వేదవ్యాసుడు అపారమైన జ్ఞానానికి ప్రతీక. ఆయనను సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అవతారంగా కీర్తిస్తారు. విష్ణువే వ్యాసుడు, వ్యాసుడే విష్ణువు. వేద విజ్ఞానాన్ని, నాలుగు వేదాలుగా విభజించిన మహానుభావుడు. పంచమ వేదంగా పిలువబడే 'మహాభారతం', అష్టాదశ (18) పురాణాలు, బ్రహ్మసూత్రాలు, శ్రీమద్భాగవతం రచించి మానవాళికి అపురూపమైన ఆధ్యాత్మిక, ధార్మిక సంపదను అందించారు. అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న మానవ జాతికి జ్ఞానభిక్ష పెట్టిన ఆదిగురువు వేదవ్యాసుడు. ఆయనకు కృతజ్ఞతగా, ఆయన జన్మదినాన్ని గురుపూజోత్సవంగా జరుపుకోవడం అనాదిగా వస్తున్న ఆచారం.

ఈ రోజున వ్యాస భగవానుడిని పూజించడం ద్వారా, కేవలం ఆయనను మాత్రమే కాకుండా, మనకు అక్షరాభ్యాసం చేయించిన నాటి నుండి విద్యాబుద్ధులు నేర్పిన గురువులందరినీ, మొత్తం 'గురు పరంపరను' ఆరాధించినట్లు అవుతుంది. వరప్ర సాద్ చెప్పినట్టు గురువు అంటే వేద శాస్త్రాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగి ఉండటమే కాకుండా, స్వయంగా ఆత్మజ్ఞానాన్ని పొంది బ్రహ్మనిష్ఠలో ఉన్నవాడై ఉండాలి.ఎలాంటి స్వార్థం, ఫలాపేక్ష లేకుండా శిష్యుల పట్ల అపారమైన వాత్సల్యాన్ని, కరుణను కలిగి ఉండి జ్ఞానాన్ని పంచుతారు. చెప్పే బోధనలకూ, చేసే పనులకూ పొంతన ఉంటుంది. గురువు తన ప్రవర్తన ద్వారానే శిష్యులకు ఆదర్శంగా నిలుస్తాడని ఉపద్రష్ట వెంకట వరప్రసాద్ పేర్కొన్నారు. జ్ఞాన భాస్కరం అనే పేరుతో ఏర్పాటు చేసిన కార్యక్రమం భక్తులను అలరించింది.

# ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా చేయటమే ముఖ్యమంత్రి లక్ష్యం

## - ఎయిర్పోర్ట్ ప్రారంభానికి తరలిరండి - గంట్యాడ మండలం మురపాక గ్రామంలో పెన్షన్ల పంపిణీ - 58.60 లక్షల రూపాయలతో నిర్మించిన ఐదు సిసి రోడ్లు, డ్రైనేజీలు ప్రారంభం - ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ప్రారంభం : రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్







**గంట్యాడ, (గజపతినగరం), (రాజధాని వార్తలు):** ఉత్తరాంధ్రను ఉత్తమాంధ్రగా చేయటమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం ఉదయం గంట్యాడ మండలం మురపాక గ్రామంలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన శ్రీ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభ నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా భారీ స్థాయిలో ప్రజలంతా తరలివచ్చి స్వాగతం పలకాలన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఉత్తరాంధ్ర ఆరు జిల్లాలకు గాను 574 కోట్లు రూపాయలతో గురువారం ఉదయం నుంచి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. మురపాక గ్రామ ప్రజల అభిమానం, ఆదరణ మరువలేనిదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని ఆదర్శంగా తీసుకుని యువ నాయకులు నారా లోకేష్ పెట్టుబడులు పరిశ్రమల స్థాపన కోసం అవిరళ కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో సంక్షేమంతో పాటు అభివృద్ధినీ పరుగులు పెట్టిస్తున్నట్లు తెలిపారు.

భోగాపురం ఎయిర్పోర్ట్ ప్రారంభంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. ఐదు సంవత్సరాల పాటు గొడ్డలి ప్రభుత్వం చేసిన విధ్వంస పాలన కారణంగా రాష్ట్రం వెనకబడిపోయిందన్నారు. గ్రామస్తులు తెలిపిన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమానికి ముందు 58.60 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు మరియు డ్రైనేజీలను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో గ్రామస్తులకు కరపత్రాలను అందజేసి తెలుగుదేశం పార్టీ రెండేళ్ల కాలంలో చేపట్టిన అభివృద్ధిని ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంట్యాడ, జామి మండలాల పరిశీలకులు ఆకాశపు స్వామి, బిజెపి నాయకురాలు రెడ్డి పావని, జనసేన నాయకులు మరాపు సురేష్, టిడిపి మండల ప్రెసిడెంట్ కొండపల్లి భాస్కర నాయుడు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# విమానాశ్రయం పరిసరాల్లో 72 గంటలపాటు 'నో ఫ్లైయింగ్ జోన్'

## - జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించడానికి మరియు బహిరంగ సభలో పాల్గొనడానికి దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆగస్టు 1 విచ్చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. దీనిలో భాగంగా ఈ విమానాశ్రయం పరిసరాల్లో 72 గంటలపాటు అధికారికంగా 'నో ఫ్లైయింగ్ జోన్' ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం, సభా వేదిక, హెలిప్యాడ్ మరియు పరిసర మార్గాల చుట్టూ 5 కిలోమీటర్ల పరిధిని, బీఎన్ఎస్ఎస్, 2023 సెక్షన్ 163 ప్రకారం 'నో ఫ్లైయింగ్ జోన్'గా పరిగణించనున్నారు. ఈ ఆదేశాలు జూలై 29 రాత్రి 20:00 గంటల నుండి ఆగస్టు 1 రాత్రి 20:00 గంటల వరకు (మొత్తం 72 గంటల పాటు) మూడు రోజులపాటు కఠినంగా అమల్లో ఉంటాయి. ఈ నిషిద్ధ సమయాల్లో విమానాశ్రయ ప్రాంతం చుట్టూ డ్రోన్లు, మానవరహిత విమానాలు, పారా-గ్లైడర్స్, మైక్రో-లైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌లు మరియు ఇతర వైమానిక వస్తువుల రాకపోకలను పూర్తిగా నిషేధించారు. ప్రధాని పర్యటనకు ఎలాంటి భద్రతా విఘాతాలు కలగకుండా, ప్రయాణం సజావుగా సాగేందుకు వీలుగా ప్రజలు మరియు సంబంధిత ఏజెన్సీలు ఈ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.


# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమీక్ష సమావేశం

**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం ఏపీ ఎన్జీవో హోమ్‌లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న ఆదేశాలు మేరకు, ఎమ్మార్పీఎస్, ఎం.ఈ.ఎఫ్, ఎం.ఎస్పి మరియు అన్ని అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలకు సామాజిక ఉద్యమ నమస్కారాలు తెలుపుతూ ఆర్థిక, సాంఘిక, రాజకీయ సమానత్వం కోసం జరిగే పోరాటాలకు సిద్ధమవుదాం అని మరియు ఎస్సీ రిజర్వేషన్ల ఫలాలు ఎస్సీలలోని ప్రతి కులానికి దక్కాలని, మనం చేసిన సుదీర్ఘ పోరాటంలో విజయం సాధించాం కనుక మన న్యాయమైన పోరాటంలో మన సంకల్పబలం, త్యాగనిరతి, నిరంతర శ్రమ, పట్టుదల, ఆత్మస్థైర్యం మన జాతి చూపెట్టిన ఐక్యత వివిధ సందర్భాల్లో మనం చూపెట్టిన శక్తి ప్రదర్శన మనల్ని విజయతీరాలకు నడిపించింది అని కొత్తగా నియమించిన మన్యం జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బోస్ మన్మథరావు కరపత్రంను చదివి వినిపించారు. మరియు గొడబ ప్రభాకరరావు మాదిగను పార్వతీపురం మన్యం



జిల్లా ఎమ్మార్పీఎస్ సోషల్ మీడియా ప్రతినిధిగా నియమించారు. సమావేశంలో అరసాడ ప్రసాద్ మాదిగ, పొట్నూరు గోపి మాదిగ, సుందరం సుందర్ రావ్ మాదిగ, మాత రమణ మాదిగ, జాన్ మాదిగ, ప్రసాద్ అన్న మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా సాయినాథునికి గ్రామోత్సవం



**గూడూరు, (రాజధాని వార్తలు):** గూడూరు రెండో పట్టణ పరిధిలోని నర్సింగరావుపేటలో ఉన్న సాయిబాబా మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా ముగిసాయి. ఈ విశిష్టతను పురస్కరించుకుని బాబా వారికి విశేషాలంకరణ ఏర్పాటు చేసి, ట్రాక్టర్‌పై నిలిపి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ఏర్పాటు చేసిన కేరళ బ్యాండు, మహిళా భక్తుల కోలాటం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. భక్తులు బాబా వారిని దర్శించి మొక్కులు చెల్లించుకున్నారు.



# తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టేబుల్ వితరణ

**గజపతినగరం, (రాజధాని వార్తలు):** పురిటిపెంట న్యూకాలనీ ఎంపీపీ స్కూల్‌కు వరద కృష్ణారావు, ప్రభావతి దంపతుల జ్ఞాపకా ర్థం వారి కుమారుడు వరదా సత్యనారాయణ గురువారం 5100 రూపాయలు విలువ చేసే టేబుల్‌ను వితరణగా ప్రధానోపాధ్యాయులు ఆరిశెట్టి గీతాలక్ష్మికి అందజేశారు. సత్యనారాయణ ఇటీవలే స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలకు వాటర్ డిస్పెన్సరు వితరణగా అందజేశారు. ఇటువంటి దానగుణం గల ఉపాధ్యాయులు విద్యార్థి గణానికి, సమాజానికి ఆదర్శవంతంగా నిలుస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు సహచర ఉపాధ్యాయులు కృష్ణారావు - ప్రభావతి దంపతులను ప్రశంసించారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టాము

**- జంగంవారిదొరువు, పోతురాజుదిబ్బ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం - కూటమి సంక్షేమ పథకాలతో ప్రజల్లో ఆనందం - జంగంవారిదొరువు గ్రామానికి 42 ఇళ్లు మంజూరు - ఆర్టీసీ బస్సు, డ్రెయిన్లు, లింకు రోడ్డు సమస్యల పరిష్కారానికి హామీ - విద్యుత్ మౌలిక వసతులు, సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి : కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**





**ఇందుకూరు పేట, (రాజధాని వార్తలు):** ఎన్నికల సమయాన ప్రచారానికి రాకపోయినా తనపై ఎంతో నమ్మకంతో భారీ మెజారిటీతో గెలిపించిన ప్రజలకు, అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాతే కనిపించాలని ఈ రోజు మీ ముందుకు వచ్చానని కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఇందుకూరుపేట మండలం జంగంవారిదొరువు గ్రామంలో నిర్వహించిన 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' ఇంటింటి ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. గ్రామంలో పర్యటన ప్రారంభించే ముందు ఎమ్మెల్యే స్థానిక ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులతో నేరుగా మాట్లాడి మౌలిక వసతులు, విద్యాబోధన, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు బ్యాగులు, యూనిఫారంలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికీ స్వయంగా వెళ్లి 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కరపత్రాలను పంపిణీ చేశారు.

**సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుని, రాబోయే మూడేళ్లలో వాటిని పరిష్కరించడమే లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తమ సమస్యలను స్థానిక నాయకులకు లేదా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా పలువురు కాలనీల అవసరాన్ని ప్రస్తావించారని, ఇప్పటికే అనేక గ్రామాలకు గృహాలు మంజూరయ్యాయని, మరో నెల రోజుల్లో కేటాయింపులు పూర్తవుతాయని తెలిపారు.

జంగంవారిదొరువు గ్రామానికి 42 ఇళ్లు మంజూరైనట్లు వెల్లడించగా గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారని చెప్పారు. అలాగే స్మశానానికి వెళ్లే దారి, డ్రెయిన్లు, లింకు రోడ్డు వంటి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోకి బస్సు రాకపోవడంతో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

**జంగంవారిదొరువులో రూ.42.62 లక్షల అభివృద్ధి పనులు**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్ల వ్యవధిలోనే జంగంవారిదొరువు పంచాయతీ పరిధిలో మొత్తం రూ.42.62 లక్షల అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. పంచాయతీ రాజ్ శాఖ కింద రూ.62 వేల అంచనా వ్యయంతో 1 సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు పేర్కొన్నారు. విద్యుత్తు శాఖ తరపున రూ.10 లక్షలతో 11 కేవీ విసిబి ఏర్పాటు చేశామని, రూ.9 లక్షలతో 36 విద్యుత్ స్తంభాలు, 3-ఫేజ్ విద్యుత్ లైన్ ఏర్పాటు అయిందని అన్నారు. రూ.5 లక్షల వ్యయం తో నూతన 3-ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు, రూ.18 లక్షలతో 3 కిలోమీటర్ల మేర 11 కేవీ విద్యుత్ లైన్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు.

**ప్రజల్లో వ్యక్తమవుతున్న ఆనందం**

ఇంటింటికీ వెళ్లిన సమయంలో ప్రజలు తమకు అందిన సంక్షేమ పథకాలను వివరిస్తుండటం ఎంతో తృప్తినిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. 'తల్లికి వందనం' ద్వారా ప్రయోజనం పొందిన తల్లులు, 'స్త్రీశక్తి' ఉచిత బస్సు ప్రయాణం, 'దీపం-2' ద్వారా అందుతున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల వల్ల నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

**పోతురాజుదిబ్బ గ్రామంలోనూ ప్రచారం**

జంగంవారిదొరువు గ్రామంలో ప్రచారం ముగించుకున్న అనంతరం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ఇందుకూరుపేట మండలంలోని పోతురాజుదిబ్బ గ్రామంలో పర్యటించారు. అక్కడ కూడా ప్రతి ఇంటికీ వెళ్లి 'రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం' కరపత్రాలను అందజేసి, కూటమి ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన సూపర్ సిక్స్ పథకాల అమలును ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలఅధికారులు టీడీపీ, కూటమి, నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రకటించిన నేతన్న సేవా పథకంలో చేనేతలకు అన్యాయం

**- ప్రస్తుత నేతన్న సేవా పథకంలో 900 మంది అర్హులకు పథకం దూరం - రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని నేతన్నలు విజ్ఞప్తి - ఇలా తొలగించడం పై అర్హులైన నేతన్నల ఆవేదన - జిల్లా చేనేత జౌళి శాఖ అధికారినీ కలిసి వినతిపత్రం అందజేసిన బీసీవై పార్టీ ప్రతినిధులు - భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బుధవరపు బాలాజీ**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రెండు ఏళ్ల నుండి అర్హులైన నేతన్నలకు పథకాలు అందక నానా ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా అధ్యక్షులు బుధవరపు బాలాజీ అన్నారు.నేడు 900 మందిని తొలగించడం చేనేతలకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నామని అనిపించడం లేదా చేనేత శాఖామంత్రి సబితా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లి చేనేతలకు న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని ఆయన అన్నారు. అసలు ఈ లోపం ఎక్కడ జరిగింది అని గతంలో నేతన్న నేస్తం అందుకున్న లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు జిల్లా, కలెక్టర్ స్పందించి నేతన్న సేవలో తొలగించిన వారిని చేర్చి చేనేత కుటుంబాలకు న్యాయం జరిగే విధంగా చేస్తారని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమగోపాల్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాసులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.


# నల్లప రెడ్డి రజిత్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ సర్పంచ్ కరిపింగారి శీనయ్య

**విడవలూరు, (రాజధాని వార్తలు):** దివంగత నేత మాజీ మంత్రి నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మనవడిగా మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి తనయుడుగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర యువజన విభాగ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన యువ నేత నల్లపరెడ్డి రజత్ కుమార్ రెడ్డి కిరామచంద్రపురం పంచాయతీ మాజీ సర్పంచ్ కరి పింగారి శీనయ్య హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శీనయ్య మాట్లాడుతూ రజిత్ నాయకత్వంలో యువజన విభాగం మరింత బలోపేతం కావాలని, పార్టీకి మీ సేవలు ఇలాగే నిరంతరం కొనసాగాలని వైసీపీ పార్టీని బలోపేతం చేసి రానున్న రోజుల్లో ఉన్నత పదవులు అలంకరించాలని కరిపింగారి ఆకాంక్షించారు.




# బెజవాడకు జనకాంక్ష దినపత్రిక అధినేత జనార్ధన్ శుభాకాంక్షలు





**విడవలూరు, (రాజధాని వార్తలు):** బెజవాడ వికాస్ కృష్ణ రెడ్డికి కోవూరు ఏఎంసీ నూతన చైర్మెన్ పదవీవరించడముతో పట్టు వదలని విక్ర మార్కుడిలా ఊటుకూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నేత నాటి నుండి నేటి వరకు టీడీపీ వీరాభిమానిగా ఉంటూ పలుమార్లు టీడీపీ మండలం అధ్యక్షులుగా విడవలూరు మండలముకు పని చేసి ప్రజా మన్నల్ని చూరగోని, ఉత్తమ ప్రజా నేతగా కొనసాగుతూ తాతకు తగ్గ మనవడిగా బెజవాడ వంశీ కృష్ణ రెడ్డి పేరు నిలబెట్టి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆశీస్సులతో అండతో కోవూరు ఏఎమ్ సీ చైర్మెన్ పదవిని చేపట్టిన వంశీకి సీనియర్ జర్నలిస్ట్, ప్రముఖ జనకాంక్ష దిన పత్రిక ఎడిటర్, అధినేత కొమారి జనార్దన్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

భవిష్యత్తులో మరెన్నో పదవులు వంశీ అలంకరించాలని ఆకాంక్షించారు.

# టీడీపీ నేత నాటకరాణి వెంకట్‌ను చిరు సత్కారం చేసిన ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి

**కోవూరు, (రాజధాని వార్తలు):** టీడీపీ నేత కోవూరుకు చెందిన నాటకరాణి వెంకట్‌ను కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అభినందనలు చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు, తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన "డోర్ టు డోర్ అవగాహన కార్యక్రమం"లో భాగంగా, కోవూరు నియోజకవర్గంలోనే మొదటిసారిగా 100% లక్ష్యాన్ని విజయవంతంగా పూర్తి చేసిన 135వ బూత్ కన్వీనర్ & ఐటీడీపీ సీనియర్ నాయకులు నాటకరాణి వెంకట్‌ని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చిరు సత్కారం చేసి అభినందించారు. ఈ సందర్భంగా నాటకరాణి వెంకట్ ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, పార్టీ చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, భవిష్యత్తులో



కూడా ఇదే సేవా స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు, కూటమి నేతలు, తదితరులు ఉన్నారు.

# నడయాడే దైవం గురువు : స్వామి విజయానంద సరస్వతి



**విజయనగరం, (రాజధాని వార్తలు):** అజ్ఞానమనే గాఢాంధకారాన్ని పారద్రోలి, హృదయాంతరాలలో జ్ఞాన జ్యోతులను ప్రజ్వలింపజేసే సద్గురువు దైవంతో సమానమని, సృష్టిలో నడయాడే దైవం గురువేనని చిన్మయ మిషన్ విజయనగరం శాఖ ప్రతినిధి స్వామి విజయానంద సరస్వతి ఉద్ఘాటించారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ్వర్యంలో, స్థానిక గీతాంజలి పబ్లిక్ స్కూల్‌లో గురు పౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో, కన్నుల పండువగా జరిగాయి. ఈ పుణ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్వామి విజయానంద సరస్వతి తన అమృత వాక్కులతో ఆధ్యాత్మిక సాగరంలో ఓలలాడించారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని స్వామీజీ అనుగ్రహభాషణం చేస్తూ.. 'గు' కారము అంధకారమని, 'రు' కారము దానిని నిరోధించునదని గురు శబ్దానికి అద్భుతమైన భాష్యం చెప్పారు. భవబంధాల సుడిగుండంలో చిక్కుకుని దిశా నిర్దేశం కరువైన జీవుడికి, ఆత్మావలోకనం వైపు నడిపించే దివ్య దీపకళిక గురువేనని ఆయన అభివర్ణించారు. మానవ జీవిత పరమార్థాన్ని బోధించి, అరిషడ్వర్గాలను జయించే శక్తిని ప్రసాదించి, మోక్షమార్గానికి సుగమమైన బాటలు వేసే గురువును పూజించడం మన సనాతన ధర్మం అందించిన అత్యుత్తమ సంప్రదాయమని ఆయన సోదాహరణంగా వివరించారు. ఆద్యంతం ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసరావు, సమితి సలహాదారు ముళ్ళపూడి సుభద్రాదేవి, చిన్మయ మిషన్ విజయనగరం జిల్లా శాఖ కార్యదర్శి లింగరాజు తదితరులు పాల్గొన్నారు

# కోవూరు ఏఎమ్‌సీ చైర్మెన్‌గా బాధ్యతలను చేపట్టిన బెజవాడ

**- మర్యాద పూర్వకంగా కలిసిన టీడీపీ నేతలు**





**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి నూతన చైర్మెన్‌గా బెజవాడ వికాస్ వంశీ కృష్ణ రెడ్డి పదవి బాధ్యతలను గురువారం చేపట్టారు. అభివృద్ధి దిశగా తీసికెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని బెజవాడ అన్నారు. అనంతరం ప్రముఖ న్యాయవాది, బిజెపి నేత దాసరి ప్రసాద్, పెన్నా డెల్టా చైర్మెన్ గోపిరెడ్డి, విడవలూరు టీడీపీ ఇంచార్జి అడపాల శ్రీధర్ రెడ్డిలు, పలువురు కూటమి, టీడీపీ నేతలు, సిబ్బంది వంశీకి పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

RAJADHANI CLASSIFIEDS Ad. Call
9440662699, rajadhanivartalu.com

EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పొస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానసందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ టి.రమేష్, మంగళగిరి 0863-999999

RESTAURENTS


- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎప్లానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# అనకాపల్లి జిల్లాలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్






**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** అనకాపల్లి జిల్లాలో ప్రతి లబ్ధిదారునికి ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్లు సక్రమంగా అందేలా పంపిణీ పూర్తి చేయాలని అధికారులను జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ ఆదేశిం చారు. గురువారం సబ్బవరం మండలం అసకపల్లి గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పాల్గొని లబ్దిదారుల ఇంటికి వెళ్లి పించన్లు అందించారు. వితం తులకు, వృద్ధులకు పింఛన్లను కలెక్టర్ స్వయానా పంపిణీ చేశారు. పింఛన్లు పంపిణీ విధానంపై ఆరా తీసి సక్రమంగా సకాలంలో అందుతున్నది, లేనిది లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకు న్నారు. జిల్లాలో జరుగుతున్న పింఛన్లు పంపిణీ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 2,26295, మంది లబ్ధిదారులకు రూ.95.35 కోట్లు 90.03 శాతం పంపిణీ చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీ పరిధి మరియు 24 గ్రామీణ మండలాల్లో ఉదయం 5 గంటల నుంచే లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ ప్రారంభించినట్లు తెలిపారు. శత శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎం పీడీవో సబ్బవరం పి.పద్మజ, డైప్యూటీ ఏపీడిఓ ఎన్.చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ త్రినాధ్ మరియు స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వంశీని అభినందించిన కొల్లా

**కోవూరు, (రాజధాని వార్తలు):** తెలుగుదేశం పార్టీ ఎప్పుడు కూడా కష్టపడి పనిచేసిన వారికి సముచిత స్థానాన్ని కల్పిస్తుంది అనడా నికి ఇదొక నిదర్శనంకు బెజవాడ వంశీకృష్ణారెడ్డికి కోవూరు ఏఎంసి చైర్మన్గా బాధ్యతలు చేపట్టినందుకు తెలుగుదేశం పార్టీ కోవూరు మండలం అధ్యక్షులు కొల్లా రెడ్డి సుధాకర్ రెడ్డి వంశీ కి అభినందనలు తెలిపారు. జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి నారా లోకేష్కి నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కి కృతజ్ఞతలు పార్టీలో కష్టపడ్డ వారిని గుర్తించి వారిని ప్రోత్సహిం చడంలో వేమిరెడ్డి దంపతులు ఎప్పుడూ కూడా ముందుంటారు పార్టీ కోసం కష్టపడి పనిచేసే నాయకులు అందరికీ కూడా ఇదొక మంచి శుభ పరిణామం ఈ సందర్భంగా బెజవాడ వంశీకృష్ణ రెడ్డి కి హార్దిక శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు.




# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా ఆగస్టు 1న అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం

## - పారిశ్రామికవేత్తలతో "మీట్ అండ్ గ్రీట్" సమావేశం నిర్వహించిన అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్






**అనకాపల్లి, (రాజధాని వార్తలు):** విజయనగరం జిల్లా భోగాపురంలో నూతనంగా నిర్మితమైన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా, అనకాపల్లి జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి కొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనే లక్ష్యంతో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అధ్యక్షతన గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పారిశ్రామికవేత్తలతో "మీట్ అండ్ గ్రీట్" పేరుతో ప్రత్యేక పరస్పర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభం ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ విమానాశ్రయం ద్వారా పారిశ్రామిక పెట్టుబడులు, ఎగుమతులు, లాజిస్టిక్స్, పర్యాటకం, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించే అవకాశం ఉందన్నారు. అనకాపల్లి జిల్లా రాష్ట్రంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక జిల్లాల్లో ఒకటిగా అవతరి స్తోందని, పరిశ్రమల స్థాపనకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అనుమతుల మంజూరు, సమస్యల పరిష్కారంలో ప్రభు త్వం పరిశ్రమలకు అన్ని విధాలా సహకరిస్తోందని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న పారిశ్రామికవేత్తలు తమ పరిశ్రమలకు సంబంధించిన వివిధ సమస్యలు, మౌలిక సదుపాయాల అవస రాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరుల లభ్యత, రవాణా



సౌకర్యాలు, విద్యుత్, నీటి సరఫరా, పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై తమ అభిప్రాయాలు, సూచనలు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆయా అంశాలపై స్పందిస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసి పరిశ్రమల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పరిశ్రమల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ సహకరిస్తుందని, ప్రభుత్వం పరిశ్రమలకు అనుకూల వాతావర ణాన్ని కల్పించేందుకు కట్టుబడి ఉందని తెలిపారు. జిల్లా పరి శ్రమల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులు, పారిశ్రామి కవేత్తలు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సమావేశం ద్వారా ప్రభుత్వం మరియు పరిశ్రమల మధ్య పరస్పర అవగాహన మరింత బలోపేతమై, అనకాపల్లి జిల్లాలో పెట్టుబడులు, ఉపాధి మరియు పారిశ్రామికాభివృద్ధికి కొత్త ఊతం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan